GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 19-12-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## పోలీసులకు సరిహద్దులెందుకు?

- నేర నియంత్రణలో హద్దులు చూడొద్దు
- నేరస్తుల కదలికలపై ఉమ్మడి బృందాల ఏర్పాటుకు నిర్ణయం
- హైదరాబాద్‌లో ట్రై కమిషనరేట్ సీపీల కీలక సమావేశం
- హాజరైన సీపీలు సజ్జనార్, అవినాశ్ మహంతి, సుధీర్‌బాబు

2లో

### ఈనెల 21 నుంచి 31 వరకు.....

## ప్రపంచ మహా పిరమిడ్ - పత్రీజీ ధ్యాన మహాయాగాలు

- ప్రపంచ వివిధ ప్రాంతాల నుంచి సంబరాలలో పాల్గొనున్న ధ్యానులు
- ప్రతిరోజు లక్ష మందికి ఉచితంగా భోజన వసతి
- ధ్యాన మహా చక్రాల మహాయాగానికి ఏర్పాట్లు పూర్తి
- ధ్యానం చేసేందుకు వీలుగా భారీ ప్రాంగణం

2లో



## కార్మికుల షెడ్లలో మంటలు..

## భారీ శబ్దాలతో పేలిన వంట గ్యాస్ సిలిండర్లు

కొండాపూర్, డిసెంబర్ 18 : షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు ప్రమాదకరంగా మారిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, ఫైర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లిలో కొనసాగుతున్న క్యాండూర్ భారీ బహుళ అంతస్థుల నిర్మాణానికి పనులు చేసే కార్మికుల షెడ్లలో గురువారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఎగిసిపడడంతో షెడ్లలో ఉండే కార్మికులు వంట గ్యాస్ (సిలిండర్లు) భారీ శబ్దాలు చేస్తూ పేలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో అధిక సంఖ్యలో కార్మికులు విధుల్లో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణ సంస్థ ఉద్యోగుల సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్, పటాన్‌చెరువు ఫైర్ అధికారులు 3 గంటలపాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్నిప్రమాదంలో కార్మికులకు సంబంధించిన సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. శేరిలింగంపల్లిలో అత్యధిక అంతస్థులతో (55) నిర్మాణాన్ని చేపట్టిన క్యాండూర్ నిర్మాణ సంస్థ, తమ వద్ద పని చేస్తున్న కార్మికుల జాగ్రత్తను గాలికొదిలేసిందని, ఒకే చోట రేకుల షెడ్లను నిర్మించి వందలాది మందిని ఇరుకు గదులలో ఉంచిందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## మరింత గజగజ!

- మరో మూడు రోజులు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు
- ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో పగటి పూట పొగమంచు
- తూర్పు, ఈశాన్య దిశల నుంచి తక్కువ ఎత్తులో వీస్తున్న గాలులు
- దీంతో చలి పెరిగే అవకాశం: వాతావరణ శాఖ

2లో

# ఈనెల 21 నుంచి 31 వరకు.....

# ప్రపంచ మహా పిరమిడ్ - పత్రీజీ ధ్యాన మహాయాగాలు

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(కడ్తాల్): ప్రపంచ ప్రసిద్ధ ధ్యాన కేంద్రమైన కడ్తాల్ మండలం అన్మాస్పల్లి గ్రామ సమీపంలోని కైలాస పురి మహేశ్వర మహా పిరమిడ్ ధ్యాన మహోత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 21 నుంచి 31వ తేదీ వరకు కొనసాగే పత్రీజీ ధ్యాన మహా యాగం - 4 వేడుకలకు పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రారంభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయ నున్నారు. భారత ధ్యాన విలువలను ధ్యాన గురువు దివంగత సుభాష్ పత్రీజీ విశ్వవ్యాప్తం చేయడానికి ఎంతో కృషి చేశారు. ధ్యానం ఐక్య రాజ్య సమితి గుర్తింపు పొందడంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఈ వేడుకలకు పెద్ద ఎత్తున సందర్శకులు, ధ్యాన గురువులు వచ్చే అవకాశం ఉన్నందున నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తు న్నారు. ఇప్పటికే అక్కడ సందర్శకుల రాకతో సందడి మొదలైంది. .రంగారెడ్డి జిల్లా కడ్తాల మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో ఉన్న ది పిరమిడ్ కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ లో ఈనెల 21 నుంచి 31 వరకు 11 రోజులపాటు నిర్వహించే పత్రీజీ ధ్యాన మహాయోగాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మహేశ్వర మహా పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ధ్యాన మహా యాగం చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం పిరమిడ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా పత్రీజీ లేని లోటు రాకుండా ధ్యాన మహా త్యాగాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దాదాపుగా ప్రతిరోజు లక్ష మందికి ఉచితంగా భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కడ్తాల కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్ కు ప్రపంచ పటంలో పిరమిడ్ గా గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా కుల మత వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా ధ్యాన మహా యాగాలను విజయవంతం చేయాలన్నారు. పత్రీజీ స్థాపించిన మహా పిరమిడ్ కు కడ్తాల ప్రపంచంలోనే గొప్ప గుర్తింపు లభించిందన్నారు. ఈ పదకొండు రోజులు జరిగే పత్రీజీ మహాయాగాలకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు ఏర్పాటు అయ్యాయని,21 న ఉదయం 10 గంటలకు ధ్యాన గురువు పత్రీజీ సతీమణి స్వర్ణమాల పత్రీజీతో కలిసి రాజకీయ ప్రముఖులు ఈ యాగాలు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పత్రీజీ బతికున్న సమయంలో ఈ మహా పిరమిడ్ కు లక్షలాది మంది ధ్యానులను తయారు చేయడం జరిగిందని వారందరూ దీనిని కాపాడుకుంటారని ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ప్రతిరోజు లక్ష మంది ధ్యానులతో నిర్వహించే వేడుకల్లో పాల్గొనేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి ధ్యానులు,పిరమిడ్ మాస్టర్లు, ఆధ్యాత్మికవేత్తలు భారీ ఎత్తున రానున్న నేపథ్యంలో ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ధ్యానులకు ప్రతిరోజు లక్ష మంది భోజనం చేసేలా ఏర్పాటు కల్పిస్తున్నారు. సరస్వతీ ప్రాంగణంలో ఒకేసారి 30 వేల మంది సామూహిక ధ్యానము చేసుకునేలా వేదికను ఏర్పాటు చేశారు.

**ఎత్తయిన పిరమిడ్ నిర్మాణం**

32,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 113.6 మీటర్ల ఎత్తుగా 6 వేలకు పైగా ధ్యానులు ఒకేసారి ధ్యానము చేసేందుకు వీలుగా బండ రాళ్లు, ఇనుముతో నిర్మించారు. పిరమిడ్ నలువైపులా పచ్చని చెట్లతో అందంగా ముస్తాబు చేస్తారు. ఈ నిర్మాణము ఒకఅద్భుతమని ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు గతంలోనే గుర్తించి రికార్డు అందజేశారు. పిరమిడ్ మధ్యలో కింగ్ చాంబర్ పాటు క్వీన్ ఛాంబర్ ఉన్నాయి. కింగ్ చాంబర్ పై 500 మంది వరకు, క్విన్ ఛాంబర్ పై 250 మంది వరకు ధ్యానము చేయవచ్చు. పిరమిడ్ ధ్యానము చేస్తే ప్రాణశక్తి మూడు రెట్లు అధికంగా శరీరంలోకి ప్రవేశిస్తుందని ధ్యానుల నమ్మకం. ధ్యానులకు సేవలు అందించేందుకు వాలంటీర్లను, పిరమిడ్ పరిసరాలలో వైద్య సేవల కోసం ప్రత్యేక వైద్య శిబిరము, ప్రయాణికుల ఏర్పాటు,విల్లాస్, గార్డెన్,చిన్న పిల్లల కోసం బాల కేంద్రంతోపాటు అఖండ ధ్యాన కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# పోలీసులకు సరిహద్దులెందుకు?

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): : హైదరాబాద్ మహానగర పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు పోలీస్‌స్టేషన్ల పరిధులు, కమిషనరేట్ల హద్దులు అడ్డు కాకూడదని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు జీరో ఎఫ్ఐఆర్ విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆయన సూచించారు. బుధవారం బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీలో సీపీ సజ్జనార్ అధ్యక్షతన మూడు కమిషనరేట్ల అధికారుల కీలక సమన్వయ సమావేశం జరిగింది.ఈభేటీలో నగర భద్రత, ట్రాఫిక్ సమస్యలు, నేరస్తుల కదలికలపై సుదీర్ఘంగా చర్చించారు. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి, మరో కమిషనరేట్ పరిధిలోకి వెళ్తున్నారని, పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకుంటున్నారని, ఈ నేపథ్యంలో కిందిస్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని క్షేత్రస్థాయి అధికారులకు సీపీలు సూచించారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ పరిధి అన్నది చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలని, ఇంటిలిజెన్స్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరస్పరం పంచుకోవాలని పోలీసు కమిషనర్లు అధికారులకు చెప్పారు. రౌడీషీటర్లు, నేరస్తులు తరుచూ తమ నివాసాలను మారుస్తున్నారని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి జరగాలని సూచించారు. నేరాలతోపాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. నగరంలోకి వచ్చే భారీ వాహనాల నో ఎంట్రీ సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఈ వాహనాలు నగరం వెలుపలే నిలువరించాలని నిర్ణయించారు. వారాంతాల్లో మందుబాబులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా, మూడు కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారుల పెండింగ్ చలాన్ల వసూలు కోసం ట్రై కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో స్పెషల్‌డ్రైవ్‌లు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు.



# సర్పంచ్ పూనెం కృష్ణ ని అభినందించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.

భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 18 : కొత్తగూడెం జిల్లాలోనే అత్యధిక ఓట్లు గల భద్రాచలం మేజర్ పంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పూనెం కృష్ణ, ఉపసర్పంచ్ రత్నం కవిత లతో పాటు వార్డు సభ్యులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పంచాయతీ లకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ లను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వచ్చిన భద్రాచలం పంచాయితీ నూతన కమిటీని కొత్వాల ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం. ఎల్. సి బాలసాని లక్ష్మి నారాయణ, భద్రాచలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుడగం శ్రీనివాస్, సరెళ్ళ నరేష్, చింతిర్యాల రవి కుమార్, రత్నం రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం




గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ఏ పార్టీలో ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు సూరెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నామని చెప్పుకుంటున్న ఐదుగురు ఎమ్మెల్యేలకు ఎలాంటి ఆధారాలు లేవు అని స్పష్టంగా చెప్పారన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ మీరు ఏ పార్టీకి చెందినవారో చెప్పాలన్నారు. ప్రజలతో రాజకీయ నాటకం ఆడుతున్నారన్నారు. రాజేంద్రనగర్ ప్రజలకు మీరు ఏ పార్టీలో ఉన్నారో స్పష్టంగా చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఏళ్ల తరబడి రాజేంద్రనగర్‌లో అభివద్ధి అనే మాటే కనిపించడం లేదన్నారు. రోడ్లు, డ్రై నేజీ, మౌలిక సదుపాయాలు పట్టించుకోకుండా షాప్ ఓపెనింగ్స్, పెళ్లిళ్లు, ఫంక్షన్లు అటెండ్ కావడమే మీ రాజకీయమా అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై మీకు శూన్యమైన ఆసక్తి ఉందన్నారు. ప్రజలకు నిజాయితీ, బాధ్యత, అభివృద్ధి కావాలని కానీ మోసం కాదన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా టి.ప్రకాష్‌గౌడ్ పూర్తిగా విఫలమయ్యారన్నారు.

# మరింత గజగజ!

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): రాష్ట్రంలో రానున్న మూడు రోజులు గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ తెలిపింది. రెండ్రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలో, కనిష్ట ఉష్ణోగ్రతలు కాస్త తక్కువగా నమోదు కాగా.. రానున్న మూడు రోజులు మరింత తగ్గుతాయని హెచ్చరించింది. సగటున సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గురువారం రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు పరిశీలిస్తే... గరిష్ఠ ఉష్ణోగ్రత మహబూబ్‌నగర్‌లో 33.1 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్‌లో 7.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. గురువారం పలుచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు కాగా.. శుక్రవారం నుంచి ఆదివారం వరకు 4 డిగ్రీల సెల్సియస్ వరకు తక్కువగా నమోదు .

# మాట తప్పని భరత్ అన్న సైన్యం యువకులు.. కురిసిన ప్రశంసల జల్లు

50 మంది పేద పిల్లలకు మంచి భోజనం అందజేత

సర్పంచ్‌గా ఎలికట్టి భరత్ న్యాయకత్వం లో ఆగదు గ్రామాభివృద్ధి

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** తెలంగాణా లో గ్రామపంచాయితీ ఎన్నికలు బుధవారం తో ముగిసిన విషయం తెలిసిందే. సర్పంచ్ గ గెలుపొందితే గ్రామంలోని అందరికి ఐదు సంసారాలు ఉచితంగా కటింగ్ చేస్తాం, గ్రామంలో ఉచిత వైఫై ఇస్తాం, గుడి కట్టిస్తాం , లైట్స్ ఎపిస్తం అంటూ రాకరాలుగా హామీలు ఇచ్చిన విషయం కూడా తెల్సిందే. అయితే తెలిసిన స్టోరీ లు ఎందుకు చెపుతున్నారు అనుకుంటున్నారా...? అక్కడికే వస్తున్న నల్గొండ జిల్లా వేములపల్లి మండలము లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఎలికట్టి భరత్ ను గెలిపిస్తే 50 మంది పేద పిల్లలకు అన్నదానం చేయిస్తానని భరత్ అన్న సైన్యం యువకులు హామీ ఇచ్చారు. వాళ్ళు ఇచ్చిన మాట ప్రకారం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌గా ఎలికట్టి భరత్ ను ప్రజలు ఘన విజయం వైపు నడిపించారు. ఈ సందర్భంగా గ్రామంలో హృదయాలను హత్తుకునే సేవా కార్యక్రమం మొదలు పెట్టారు భరత్ అన్న సైన్యం యువకులు. సర్పంచ్‌గా భరత్ గెలిస్తే 50 మంది పేద పిల్లలకు అన్నదానం చేయిస్తానని భరత్ అన్న సైన్యం యువకులు చేసిన మొక్కును నెరవేర్చుతూ గురువారం ఇటుక బట్టిలో మగ్గుతున్న పేద పిల్లలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆ పిల్లలతో కేక్ కట్ చేసి కాంగ్రచులేషన్స్ భరత్ అన్నా అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆ పేద పిల్లలకు మంచి రుసికరమైన భోజనం



అందించారు. ఈ సందర్భంగా పిల్లలు, కుటుంబ సభ్యుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. సేవాభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలను అందుకుంది. గ్రామాభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా ముందుండి నిర్వహిస్తామని భరత్ కుటుంబ సభ్యులు తెలిపారు. సర్పంచ్‌గా ఎలికట్టి భరత్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతారని గ్రామ పెద్దలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యకండి...అభివృద్ధి పై దృష్టి సారించండి

గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు

సర్పంచ్ ల అభినందన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వెల్లడి

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** నూతన సర్పంచ్లు, నూతన వార్డు సభ్యులుగా ఎన్నికైన వారు గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించాలని, గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములపల్లి మండలం పరిధిలోని లక్ష్మీదేవి గూడెం గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన ఎలుకట్టి భరత్ కు అలాగే ఆమనగల్లు గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన పిల్లల సందీప్ లకు అలాగే వార్డు సభ్యులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సర్పంచ్లకు, నూతన వార్డు సభ్యులకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలు మీపై ఎంతో నమ్మకంతో అధిక మెజార్టీ ఇచ్చి మిమ్ములను సర్పంచులు గా గెల్పుకున్నందుకు గాను మీరు గ్రామ అభివృద్ధి పై దృష్టి సారించి వారి నమ్మకాన్ని మరింత పెరిగే విధంగా అభివృద్ధి కార్యచరణలపై దృష్టి సాధించాలని కోరారు.. గ్రామాల అభివృద్ధికి



నిధులు ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు.. ఈ అవకాశాన్ని ఎంతో అదృష్టంగా భావించి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని,ఎలాంటి వివక్ష చూపకుండా పని చెయ్యాలని ఆయన నూతన సర్పంచ్లకు సూచించారు.. సర్పంచ్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బి.ఎల్.ఆర్ బ్రదర్స్, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించిన ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తలకొండపల్లి మండలం జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థి పసుల మల్లేష్ ను, వార్డ్ నెంబర్లను తెలంగాణా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గురువారం హైదరాబాద్ లో శాలువాతో సన్మానించారు. మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ సొంత గ్రామం అయిన జంగారెడ్డిపల్లిలో భారీ మెజారిటీ వచ్చినందుకు ఎంపీపీ ని అభినందించారు. కొత్తగా ఎన్నుకోబడిన నాయకులు గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించాలని వెంకటేష్ సూచించారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ప్రతి పథకాన్ని పేద ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తో పాటు సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ మంజుల వెంకటరెడ్డి, వార్డు నెంబర్లు తిరుమణి శేఖర్ గౌడ్, రజిత రమేష్, పావని కృష్ణ, లక్ష్మి కృష్ణయ్య, మనోహర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# సంగారంలో సర్పంచ్ గా ఈసం రమేష్ విజయం..



**నల్లగొండ ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా, పెద్దవూర మండలంలోని, సంగారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో, మూడు ఓట్ల మెజారిటీతో ఈసం రమేష్ విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రత్యర్థి, మాతంగి శ్రీనయ్యపై, రమేష్ గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థి అయినప్పటికీ, అధికార పార్టీ అభ్యర్థితో తలబడి గెలవడం, ప్రజలలో రమేష్ పై ఉన్న నమ్మకమనే చెప్పాలి. విజయం సాధించిన సర్పంచ్ రమేష్ కు, బంధు మిత్రులు, అభిమానులు, ప్రజలు, యువత అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన, గ్రామ ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని, ప్రభుత్వం నుండి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో, భాగస్వామ్యం అవుతానని, తన గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

# జీవిత బీమా ఉద్యోగుల సంఘం నిరసన

**చౌటుప్పల్.డిసెంబర్ 18. క్రైమ్ మిర్రర్ :** బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల అఖిల భారత జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఏ ఐ ఐ ఈ ఏ సభ్యులు గురువారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ శాఖ ఎల్ ఐ సీ కార్యాలయంలో భోజన విరామ సమయమునందు ఐ.సి.ఈ.యు బీమా రంగ ఉద్యోగుల సంఘం, చౌటుప్పల్ తరఫున వారు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వ నిర్ణయం వల్ల కలిగే ముప్పులను వారు వివరించారు. 2000 సంవత్సరంలో బీమా వ్యాప్తి 3% ఉండగా, ఎఫ్‌డీఐని విడతలవారీగా 74%కి పెంచినా ప్రస్తుతం అది 3.5% వద్దే ఉందన్నారు. పెట్టుబడులు పెరిగితే బీమా వ్యాప్తి పెరుగుతుందనే వాదన అబద్ధమని తేలిపోయిందన్నారు.ఎఫ్‌డీఐ వల్ల భారతీయులు కష్టపడి దాచుకున్న సేవింగ్స్‌పై విదేశీ కంపెనీలకు పూర్తి నియంత్రణ లభిస్తుందన్నారు. ఇది దేశ ఆర్థిక సార్వభౌమాధికారానికి ప్రమాదకరమన్నారు. విదేశీ సంస్థలు కేవలం కార్పొరేట్ లాభాల కోసమే పనిచేస్తాయి తప్ప, పేద,మధ్యతరగతి ప్రజల భద్రతను పట్టించుకోవని వివరించారు. బీమా రంగం ప్రజల కొనుగోలు శక్తిపై ఆధారపడి ఉంటుంది కానీ విదేశీ నిధులతో కాదని ఈ దేశ వ్యతిరేక విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని సంఘం అధ్యక్షులు ఏ.రమేష్ డిమాండ్ చేసారు. ?ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని చౌటుప్పల్ బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి జి.భాస్కర్ రాజు పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో చౌటుప్పల్ శాఖకు చెందిన సోమశేఖర్, రాము రాకేష్,అరుణ,లత, శ్రీదేవి, గణేష్,ధనుష్, రామకృష్ణ, సత్యనారాయణ, మధు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి శిక్షణలో అత్యుత్తమ ప్రతిభను చాటిన ఉపాధ్యాయురాలు ఎస్. కె రెహనా బేగం.



**కోదాడ : డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్ ):** మేళ్లచెరువు మండలం పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ రామాపురం పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ రెహనా బేగం జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయపూర్‌లోని సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్ (సిసిఆర్టి) కేంద్రంలో నవంబర్ 26 నుండి డిసెంబర్ 16 వరకు నిర్వహించిన ఇన్ సర్వీస్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె విజయవంతంగా పూర్తి చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన ఉపాధ్యాయులతో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఉపాధ్యాయురాలు ఎస్.కె రెహనా బేగం ఎంపికై పాల్గొని ఈ శిక్షణలో బోధనా విధానాలు, సాంస్కృతిక విలువలు, విద్యలో నూతన పద్ధతులపై ప్రత్యేక అవగాహన పొందారు. శిక్షణ కాలంలో మెరుగైన ప్రతిభ కనబరిచి అవార్డును అందుకోవడం ద్వారా రామాపురం పాఠశాలకు, మేళ్లచెరువు మండలానికి గర్వకారణంగా నిలిచారు. జాతీయ స్థాయిలో శిక్షణకు ఎంపికై అవార్డు పొందిన సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్‌తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది ఆమెను ఘనంగా అభినందించారు. ఈ విజయం విద్యార్థులకు మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని వారు తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాలు జారిపడి మేస్త్రి మృతి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** భవన నిర్మాణంలో పనిచేస్తున్న ఓ మేస్త్రి ప్రమాదవశాత్తు కాలు జారీ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం శంకర్ పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అనరులోహక్ (31) ఏడు నెలల క్రితం బతుకుదెరువు నిమిత్తం తన అన్న తో కలిసి శంకర్ పల్లి కి వచ్చాడు. అప్పటినుంచి మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం పట్టణంలోని శాంటమ్ హెూమ్స్ సంక్తం హెూమ్స్ లో సీలింగ్ పనులు చేస్తుండగా.. ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. చికిత్స కోసం మొదట శంకర్పల్లిలోని లలిత హాస్పిటల్ కి తర్వాత మెరుగైన వైద్యం కోసం పటాన్చెరు తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. భవన నిర్మాణంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా తన సోదరుడి మృతి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడి అన్న ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## కాబోయే కమిషనర్లకు శిక్షణ కార్యక్రమం

**చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి**



**చౌటుప్పల్.డిసెంబర్ 18. క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-%శ్రీశ్రీ% సర్వీసెస్ ఫలితాలలో మున్సిపల్ కమిషనర్ గా నియామకం అయినటువంటి వి. శ్రీలత, ఎస్ స్వప్న లు మున్సిపల్ కమిషనర్ శిక్షణలో భాగంగా చౌటుప్పల్ పురపాలక కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి వారికి క్షేత్రస్థాయిలో జరుగు పనులను, వచ్చే సమస్యలు వంటి వాటిని శిక్షకులకు వివరించారు. మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణలో భాగంగా గోల్డెన్ ఫారెస్ట్ వెంచర్ లో జరుగుతున్నటువంటి రెమిడీయేషన్ చెత్త వేరు చేసే ప్రక్రియను కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి వారికి వివరించారు.అలాగే కస్తూరిబా పాఠశాలకు ఎదురుగా ఉన్న క్రీడా ప్రాంగణం యొక్క నవీనీకరణ పనులను, చౌటుప్పల్ నడిబొడ్డులో ఉన్న ఊర చెరువు సుందరీకరణ పనులను, చెరువు నిండినప్పుడు పడిన ఇబ్బందులను గూర్చి వారికి వివరించారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా కార్మికుల హాజరు, సిబ్బందిని వార్డులకు కేటాయింపు,వారి పనితీరును శిక్షణ కమిషనర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ అంజయ్య, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జవాన్లు అంజయ్య, నరసింహ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పట్టించుకోని మునిసిపల్ అధికారులు

**క్రిస్టల్ కాలనీలోని సమస్యల గురించి విన్నవించి రెండు నెలలు గడిచిన స్పందన శూన్యం!**

**కాలనీవాసులు, విద్యార్థులు ముక్కు మూసుకొని మురుగు నీటిలో నడుస్తున్న వైనం!**




**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపాలిటీ లోని క్రిస్టల్ టౌన్షిప్ లో డ్రైనేజ్ పైప్ లైన్లు పగిలి మురుగునీరు నిత్యం రోడ్ల పైన ప్రవహిస్తూ దుర్గంధాన్ని వెదజల్లడం జరుగుతుంది,దానితో కాలనీలో దోమలు,ఈగలు పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడడం జరుగుతుంది.కాలనీలో నూతన డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు,మరియు సిసి రోడ్ల నిర్మాణం గురించి గత అక్టోబర్ మాసంలో కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ యోగేష్ కుమార్ ని కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవించి వినతిపత్రం ఇచ్చిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదనీ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే అంశంపై మునిసిపల్ కమిషనర్ కి కాలనీవాసులు అనేకమార్లు ఫోన్ చేసిన, వాట్సాప్ మెసేజ్లు చేసిన ఏ మాత్రం స్పందించడం లేదు,తద్వారా కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి జటిలం కావడం జరుగుతుందనీ కాలనీవాసులు వాపోతున్నారు.రోజు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు,విధులకు వెళ్లే ఉద్యోగులు వరి చేను కరిగేటిని తలపించే బురుజలో నడుస్తూ నారక యాతన అనుభవించడం జరుగుతుందనీ,మట్టి రోడ్లు బురజమయం కావడంతో కాలనీలోకి వాటర్ బబుల్స్ తీసుకొచ్చే ఆటోలు సహితం రావడం లేదని చెబుతున్నారు.కాబట్టి ఈ సమస్యను మున్సిపల్ సిబ్బంది పట్టించుకోనందున,కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని కాలనీవాసులు భావిస్తున్నారు.

## సాయి ఈశ్వరాచారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

**బీసీ రిజర్వేషన్ల సాధనే సాయి ఈశ్వరాచారికి నిజమైన నివాళి**

**కూరెళ్ళ శివరామ్ ఆచార్య**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** 42% బీసీ రిజర్వేషన్ల కోసం ఆత్మత్యాగం చేసుకున్న సాయి ఈశ్వరాచారి కుటుంబ సభ్యులను జగద్గిరిగుట్ట లోని వారి నివాసంలో కలిసి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ పక్షాన సేకరించిన 65 వేల రూపాయల విరాళాలను విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం జాతీయ అధ్యక్షులు కూరెళ్ళ శివరామ్ ఆచార్య కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు.రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంతో కలత చెంది తన ఆత్మత్యాగంతనైనా బీసీలు రాజకీయ, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను సాధించుకోవాలని, తన ప్రాణాన్ని తృణప్రాయంగా అగ్నికి ఆహుతి చేసిన సాయి ఈశ్వరాచారి త్యాగం వెలకట్టలేనిదని కూరెళ్ళ శివరామ్ ఆచార్య అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ చారి,త్రినాష్ చారి, ఈశ్వరా చారి, నాగేంద్ర చారి, నరేష్ చారి పాల్గొన్నారు.



## ఎల్లగిరి గ్రామ ఉపసర్పంచ్‌గా కందకట్ల సురేందర్ రెడ్డి ఎన్నిక



**చౌటుప్పల్.డిసెంబర్ 18. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం,ఎల్లగిరి గ్రామపంచాయతీకి తాజాగా నిర్వహించిన ఉపసర్పంచ్ ఎన్నికల్లో అడ్వకేట్ కందకట్ల సురేందర్ రెడ్డిని ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యుల మద్దతుతో గురువారం ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవంగా నియామకమయ్యారు .ఈ సందర్భంగా కందకట్ల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు,వార్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లగిరి గ్రామ అభివృద్ధికి , ప్రజా సమస్యల పరిష్కారంకు , పారదర్శక పాలన కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామపంచాయతీకి మంచి పేరు తీసుకొచ్చేలా,గ్రామ సర్పంచ్ రిక్కల మహేందర్ రెడ్డితో కలిసి సమన్వయంతో గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తానన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, త్రాగునీరు, రోడ్లు, సంక్షేమ పథకాల అమలు,ప్రజలకు న్యాయం అందే విధంగా తన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నిక ఎల్లగిరి గ్రామంలో ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనంగా నిలిచిందని గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.





## నంచర్ల సర్పంచ్ గా కుంటాల వనజ

**ఉప సర్పంచ్ గా ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో సర్పంచ్ గా కుంటాల వనజ 298 ఓట్ల మెజారిటీతోగెలుపొందారు. ఉప సర్పంచ్ గా ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి గెలుపొందారు. ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ మాట్లాడుతూ నంచర్ల గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా అన్ని విధాల కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## బోరు మోటారుకు మరమ్మత్తులు



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ గ్రామపంచాయతీలోని 7, 8 వార్డులకు సంబంధించిన తాగునీటి బోరుపంపు చెడిపోయి తాగు నీటి సమస్య ఉండేది. సర్పంచ్ రాయికంటి బిక్షపతి స్పందించిగురువారం బోరు మోటారు ను రిపేరు చేయించారు. దీంతో ఆ వార్డుల ప్రజలకు తాగునీటి సమస్య తీరిపోయింది. కడ్తాల్ ఉప సర్పంచ్ ఈరెడ్డి యాదగిరి రెడ్డి, స్థానిక నాయకులు పిప్పళ్ల యాదయ్య, వరికుప్పల సత్యం, కోస్కే యాదయ్య, ఇమ్రాన్ బాబా, కాలనీవాసులు ఉన్నారు.

## సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను ఇబ్బంది పెట్టాలనే తప్పుడు కేసులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**టీపీసీసీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ పూర్వకంగానే తప్పుడు కేసులు పెట్టారని, కోర్టు ఇచ్చిన తీర్పు బీజేపీకి చెంప పెట్టు అని, ఆధారాలు లేని కేసుతో కాలయాపన చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల నుండి దూరం చేసే కుట్ర బీజేపీ పార్టీ చేసిందని, న్యాయం ఎప్పుడైన, ఎక్కడైనా గెలుస్తుంది అని కోర్టు ద్వారానే నిరూపణ జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర రోడ్లు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఐఎన్టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

**పోలీస్ అధికారుల సేవలను అభినందించిన రామగుండం పోలీస్ కమిషనర్**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 19 న్యూస్ :** క్రమశిక్షణ, అప్రమత్తతతో సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు కారణంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలిగామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తిగా శాంతియుత వాతావరణంలో ముగిశాయని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో సమర్థవంతమైన మార్గదర్శనం, ప్రోత్సాహం అందించి పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ భూక్యా రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌ల సారథ్యంలో, అదనపు డీసీపీ (అడ్మిన్) కే .శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆధ్వర్యంలో అధికారులు మరియు సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ తెలిపారు. ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో,దూరదృష్టి, సమర్థవంతమైన నాయకత్వం, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా సాగిందని ఆయన చెప్పారు. ఎన్నికలకు ముందు సమగ్ర ప్రణాళికలు రూపొందించి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు, మార్గదర్శక సూచనలు ఇవ్వడం ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు సజావుగా కొనసాగాయని కమిషనర్ వివరించారు. క్షేత్రస్థాయిలో అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, చిన్న సమస్యలకే ముందస్తు చర్యలు




తీసుకోవడం వల్ల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించగలిగామని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం, చెక్‌పోస్టులు, పికెట్స్, పెట్రోలింగ్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, రౌడీ షీటర్లు మరియు ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభావవంతంగా నిలిచాయని తెలిపారు. డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలు, చేయవలసిన మరియు చేయకూడని అంశాలపై అవగాహన కల్పించారని అన్నారు. నామినేషన్ నుండి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో పనిచేశారని తెలిపారు. చలినీ లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి మరియు సిబ్బందికి కమిషనర్ హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు అండగా, రక్షణగా నిలుస్తున్నాయనే నమ్మకం ప్రజలలో మరింత బలపడుతోందని పేర్కొన్నారు. ఇదే సేవాభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో రాబోయే ఎన్నికలలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను, నేరాల నియంత్రణలోను, ప్రజల భద్రతలోను అందరూ సమన్వయంతో సేవలందించాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆశాభావం వ్యక్తం చేశారు.

# లోక్ అదాలత్ ద్వారా సామరస్యంతో సమస్యల ముగింపు

**రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ డిసెంబర్ 19 న్యూస్:** ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు. "రాజీయే రాజమార్గం" చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి.



ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు:- ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం. - లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబడుతుంది. - ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది. "ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# సింగారం గ్రామ ఉపసర్పంచ్ గా చిలక ఉమ

**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకీడు మండలంలోని మూసి ఒడ్డు సింగారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా 4 వ వార్డు సభ్యులు చిలక ఉమ ఎన్నికయ్యారు. గురువారం పంచాయతీ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ జి . శ్రీను ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్, గుత్తికొండ భూపాల్ రెడ్డి,కార్యదర్శి , సహా ఎనిమిది మంది వార్డు



సభ్యులు హాజరయ్యారు. వార్డు సభ్యులందరూ అభిప్రాయంతో తన పేరును ప్రతిపాదించగా ఉప సర్పంచ్ గా ఎన్నిక చేస్తూ ఆర్వో నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన సర్పంచ్, వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



# అక్రమ మట్టి తరలింపు రెండు టిప్పర్లు సీజ్

- అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు
- మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య వెల్లడి



**క్రైమ్ మిర్రర్ మాడుగులపల్లి ప్రతినిధి:** అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను మాడుగులపల్లి పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలము పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఇందుగుల నుండి మాడుగులపల్లి వైపు మట్టిని టిప్పర్లలో అక్రమంగా రవాణ చేస్తున్నారని రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అట్టి టిప్పర్లను పట్టుబడి చేసి డ్రైవర్లపై, ఓనర్లపై కేసు నమోదు చేసి రెండు టిప్పర్లను సీజ్ చేశామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారు

- ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :**ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి భరత్ నగర్ కాలనీలోని యువసేన గ్రౌండ్ లో యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఏసు క్రీస్తు తన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమన్నారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. నిర్వాహకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దీపక్ జాన్, తూము వేణు, నయీమ్, మోసిన్, జగదీష్, వెంకటేష్, జాస్పర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ హెరాల్డ్ కేసులో తీర్పు మోడీ, అమిత్ షాకు చెంప దెబ్బ లాంటిది : చల్లా నరసింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**ఏఐసిసి, టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుల మాట్లాడుతూ మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యమని, కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే దీనిని దాఖలు చేశారని, కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపదెబ్బ లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్, ఎల్బీనగర్ కాంటెస్టడ్ ఎమ్మెల్యే రామ్మోహన్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు ఏనుగు జంగారెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సదాలక్ష్మి, సానం శ్రీనివాస్ గౌడ్, కొత్తకురుమ శివ కుమార్, ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్ పల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ ప్రెసిడెంట్ సంజయ్ యాదవ్, శంషాబాద్ మండల అధ్యక్షుడు, నర్ఖూడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు రోహిత్ రెడ్డి, టీపీసీసీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ ప్రెసిడెంట్లు, మహిళా డివిజన్ అధ్యక్షులు మరియు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరుస్తా - కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** ఉషాముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో నష్టపోయిన వారికి టి.డి.ఆర్ లు అందేలా ప్రయత్నం చేసి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ తో, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి నష్టపరిహారం ఇపిస్తానని అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలియచేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని అన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది, విస్తరణ పనులు వేగంగా చేసి ఎల్లమ్మబండ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తొలగిస్తామని అన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా సోనియా, రాహుల్ లను వేధిస్తున్నందుకు నిరసన

- సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ. కేసులను కోర్టు తప్పు పట్టినందుకు
- డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా



**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** నేషనల్ హెరాల్డ్ కేసులో గత పదేళ్ళుగా కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా, రాహుల్ లపై డిడి కేసులను కోర్టు తప్పు పట్టినందుకు గురువారం డిసిసి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోతే రోహిత్ తో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తో పాటు పలువురు కార్పొరేషన్ల చైర్మన్లు యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు. ఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు ఐడిపిఎల్ భూ కబ్జా గుర్తుకు రాలేదా...ఎమ్మెల్యే కృష్ణారావు?

- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి
- 2021 లోనే కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది



**బాలానగర్, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐడిపిఎల్ భూ కబ్జా బాగోతాలపై విచారణ జరగకుండా చేసింది కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావువే అని ఇప్పుడు అధికారం పోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తన బండారం ఎక్కడ బయట పడుతుందోనని ముందుగానే గుమ్మడికాయల దొంగ ఎవరంటే సంకలు గుద్దుకున్నట్లు ఎమ్మెల్యే తానే ఐడిపిఎల్ భూములపై ముందుగా అధికారులకు లేఖ రాశానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐడిపిఎల్ భూ అక్రమాలపై మొదటగా ఫిర్యాదు చేసి విచారణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన అధికారులను కోరింది తానేనని పేర్కొన్నారు. భూ ఆక్రమణలు జోరుగా సాగుతున్న సమయంలోనే తేదీ 13-09-2021న అప్పటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కు, తేదీ 22-10-2021న మల్కాజిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారికి లిఖిత



పూర్వకంగా ఫిర్యాదు చెయ్యడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపడితే ఎమ్మెల్యే భూభాగోతం బయటపడటం ఖాయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఎమ్మెల్సీ కవితకు మధ్య జరిగిన ఒప్పందాలు ఏమి జరిగాయో ఎమ్మెల్యేనే చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత ఐడిపిఎల్ భూకబ్జా విషయాన్ని అప్పుడు ఎందుకు ఎమ్మెల్యే బయటకు చెప్పలేదని పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా బేరసారాలు బెడిసి కొట్టడంతోనే ఐడిపిఎల్ భూకబ్జా బండారం బయట పడిందని అన్నారు.

# ఎల్లమ్మ చెరువుకు బౌండరీ ఏర్పాటు చేయండి

- ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ ను ఏర్పాటు చేయండి
- ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తాం....తులసి వనం వాసులు

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండలో భవ్య తులసీవనం అపార్ట్మెంట్ వాసులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. సేవ్ అవర్ లేక్ పేరిట ప్లకార్డతో అపార్ట్మెంట్ లో నివాసం ఉండే అపార్ట్మెంట్ వాసులు ఎల్లమ్మ చెరువు వద్ద నిరసన తెలిపారు. చెరువులో డ్రైనేజీ నీరు కలవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు. ఇరిగేషన్ అధికారులకు తాము ఫిర్యాదు చేసిన వెంటనే డ్రైనేజీ నీరు కలవకుండా పనులు చేపట్టారని కానీ చెరువులో ఉన్న డ్రైనేజీ నీటితో చుట్టుపక్కల దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి ఆసుపత్రి పాలవాల్సి వస్తుందని అన్నారు. హైడ్రా ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి, ఇరిగేషన్, హెచ్ఎండిఏ అధికారులు ముందుకు వచ్చి చెరువు కు సంబంధించి అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. సి ఎస్ ఆర్ లో భాగంగా భవ్య తులసివనం కన్స్ట్రక్షన్స్ వారే చెరువును అభివృద్ధి చేయడంతో పాటు ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వస్తామని ఈ



సందర్భంగా తెలిపారు. చెరువుకు సంబంధించి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను అధికారులు నిర్ణయించి ఫెన్సింగ్ చేసి ఇస్తే ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా తాము అభివృద్ధి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ కె రెడ్డి, చంద్ర అల్లూరి, నాగకృష్ణ, వాసు, గణేష్, రాజిరెడ్డి, కనక దుర్గ, సువర్ణ లత, విజయ, ఈశ్వరి, నాగరాజు, కృష్ణారావు, భవ్యస్ తులసివనం, నవోదయ కాలనీ, జయ నగర్ కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న

- సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో హరిహరపుత్ర అయ్యప్ప సన్నిధానం వద్ద అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరైన నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు. అయ్యప్ప స్వామి సన్నిధానం గురు స్వాములు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చిలువేరు జంగయ్య, బాలాగోని బాలరాజు,దూసరి వెంకటేష్. అయ్యప్ప స్వాములు,దూసరి శ్రీశైలం, కాట్రపల్లి వెంకటేష్, 1వ వార్డు నెంబర్ బల్గురి శివ, 2వ వార్డ్ మెంబర్ పందుల యాదగిరి,11వ వార్డ్ మెంబర్ చింతల శైలజ,రాచకొండ రమేష్, పూన్నం యాదగిరి, గనిగంటి రాజు, చిలువేరు శీను,పనకతుక యాదయ్య, చింతల రాములు, యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్, ఉప్పల సురేష్, కొప్పు రామకృష్ణ, పెద్దగోని గిరి, గ్రామ ప్రజలు,అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మరనాత విశ్వస సమాజం అనాధ ఆశ్రమంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలాజీ నగర్ డివిజన్ లో మరనాత విశ్వస సమాజం అనాధ ఆశ్రమంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో అనాధ పిల్లలతో కేక్ కట్ చేయించి, రెండు నెలలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు అనాధ పిల్లలతో జరుపుకోవడం సంతోషకరమని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మరొకసారి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ నిరీక్షణ కుమార్ కంచర్ల, శ్రీనివాస్ చారి, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ గా కరిమికొండ స్వప్న అశోక్ ఘనవిజయం

**కొయ్యలగూడెం డిసెంబర్ 18, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి కర్మికొండ స్వప్న అశోక్ 428 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా స్వప్న అశోక్ మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన నా కొయ్యలగూడెం గ్రామ పెద్దలకు, అక్కా చెల్లెళ్లకు, అన్న తమ్ముళ్లకు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. నేను గ్రామ అభివృద్ధి పై దృష్టి పెట్టి మీకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి చూపిస్తాను అని ఆమె గ్రామస్తులకు హామీ ఇచ్చారు.



# శాంతిదూత ఏసుక్రీస్తు ప్రపంచానికి ఆదర్శం

**టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్):** ఈరోజు ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు యావత్ మానవాళికి ఆదర్శమని, సర్వ మానవాళికి శాంతి, ప్రేమ, సహనాల సందేశాన్ని పంచి తన ప్రాణాన్ని సైతం శాంతి కోసం అర్పించిన శాంతిదూత అని క్రైస్తవ సోదరులతో పాటు యావత్ ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేదికపై హర్షధ్వనాల మధ్య సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రెవరెండ్ జి.టి. కవిరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవాళికి అందించిన శాంతి సందేశాలను, ఆయన పుట్టుక నేపథ్యాన్ని, విశేషాలను వివరించారు. శత్రువులను సైతం ప్రేమించిన ఏసు ప్రభువు సందేశం నేటికీ ప్రపంచ దేశాలన్నింటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. ఆయన సూక్తులు, ప్రబోధనలు చిరస్మరణీయమని, వాటిని అనుసరించి ప్రతి ఒక్కరూ తమ జీవితాలను శాంతిమయంగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన ఉద్యోగులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, అసోసియేటెడ్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జిల్లా కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్, బూసా చంద్రశేఖర్, తాళ్లూరి శ్రీకాంత్, ఖమ్మం నగర అధ్యక్షులు బెజ్జంకి ప్రభాకరాచారి, నగర కోశాధికారి కొప్పుల దిలీప్, సత్తుపల్లి యూనిట్ అధ్యక్షులు చింతకాయల కృష్ణ, మధిర యూనిట్ అధ్యక్షులు జి శ్రీనివాసరావు,మాజీ నగర కోశాధికారి రమణయాదవ్, హాస్టల్ సంక్షేమాధికారుల సంఘం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజకుమార్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కె లలిత కుమారి, రాధిక రెడ్డి, విజయ, సుబ్బమ్మ, కత్తుల రవి,ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు, బిట్రా ప్రవీణ్ కుమార్, మోహన్, మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు బుర్రి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసరావు, రాజు చంద్రశేఖర్, ఉద్యోగులు క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాటికోలు సర్పంచ్ శభాష్... వి(జయ్)...

**తాటికోల్ సర్పంచ్ చమల విజయ్ 698 ఓట్ల మెజారిటీతో గెలుపు...**

**తాటి కోల్ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేసుకోను...**

**తాటి కోల్ గ్రామ సర్పంచ్ విజయ్..**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన సర్పంచ్...**



**దేవరకొండ టౌన్ డిసెంబర్ 18 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రజల కోసం పనిచేసే నాయకున్ని ప్రజలు తప్పక ఓటు వేసి ఆదరించి గుర్తిస్తారనడానికి ఉదాహరణనే తాటికోలు సర్పంచ్ యువకుడు విద్యావంతుడు మేధాసంపన్నుడు చమల విజయ్ గెలుపు. దేవరకొండ మండలంలోని తాటి కోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి నిన్న జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పై 698 మెజారిటీ సాధించి విజయకేతనం ఎగురవేశారు. సాధారణంగా ఒక వ్యక్తిపై ఇంత ప్రజాభిమానాన్ని చూపించడం అరుదుగా కనిపిస్తుంది. ప్రత్యర్థులు ప్రలోభాలకు గురిచేస్తూ ఓటర్లను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నం చేస్తూ ఎన్నికల్లో ధన బాల కుల బలాలే ప్రావీణ్యంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒక సామాన్య యువకుడు రెండువేలకు పైచిలుకు ఉన్న ఓటర్లను ఆసాంతం సగానికి పైగా ఓటర్లను తన వైపుకు మళ్ళించడంలో విజయం సాధించారు . ప్రజలు నాయకులను ఎప్పుడూ ఎంత మెజారిటీతో ఎలా గెలిపించాలో భారతదేశ స్వాతంత్రం నుండి వస్తుంది. అలాంటిది కేవలం అభ్యర్థి తాను ప్రజలకు ఎలా సహాయ పడతాడో ఎలా సహాయ పడనో ఇకముందు ఎలా సహాయం చేస్తానో అన్న మూడు విషయాలను ప్రజల ముందు ఉంచి అందరి అభిమానాన్ని చూరగొని ఆదర్శంగా నిలిచారు. ఆయన గెలుపును నేడు నియోజకవర్గంలో అన్ని పార్టీలు పునరా ఆలోచనలో పడ్డాయి. ప్రజా అభిమానం ముందు అన్నీ బలాదూర్ అంటూ కేవలం ఒక్కడే సాధించిన మెజారిటీని రేపటి అభివృద్ధి భవిష్యత్తుకు బాటలు వేస్తాయని విద్యావంతులు రాజకీయ నాయకులు మేధావులు విశ్వసిస్తున్నారు. ప్రజలు సైతం శభాష్ (వి)జయ్ అంటున్నారు.

# సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని సన్మానించిన

**కింగ్ స్టార్ యూత్**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా కింగ్ స్టార్ యూత్ సభ్యులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు పట్నం బాలకృష్ణ, పాలకూర స్వామి, అధ్యక్షులు చిలువేరు మహేష్, కమిటీ సభ్యులు పట్నం ధన%శీ%త్,కదారి సురేష్, పాలకూర నాగరాజు, కదారి యశ్వంత్ యాదవ్, కదారి నరేష్, నీల రాకేష్, కదారి గణేష్, నీళ్ల మహేష్, గంటిల రాజు,గంటిల శరత్, ఎడ్ల శ్రవణ్, కదారి మధు, కదారి రాకేష్, పాలకూర జై సూర్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే 3027 భారీ మెజార్టీతో "విజయమ్మ" విజయం..

**నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రభంజనం.**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 18(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం వేదికగా కాంగ్రెస్ పార్టీ సంచలన విజయాన్ని నమోదు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేని విధంగా నారాయణపురంలో కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఏకంగా 3027 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొంది సరికొత్త రికార్డు సృష్టించారు. హోరాహోరీ పోరులో తిరుగులేని ఆధిపత్యం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. వార్డు సభ్యులుగా, సర్పంచులుగా గెలుపొందేందుకు పార్టీల అభ్యర్థులు తీవ్రంగా శ్రమించారు. అయితే, నారాయణపురం మండల కేంద్రంలో మాత్రం సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బిజెపి మద్దతుతో బరిలోకి దిగిన బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ అభ్యర్థి భారీ విజయాన్ని అందుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఎన్నికల్లో అధికార బలంతో విజయాన్ని కోల్పోయామని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి భర్తకు, నేడు అదే స్థానంలో ఆయన సతీమణికి ప్రజలు పట్టం కట్టడం విశేషం. నాటి అన్యాయానికి ప్రజలే తమ ఓటు ద్వారా తగిన తీర్పునిచ్చారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఊహించని ఈ భారీ మెజార్టీని చూసి రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. అభివృద్ధిపైనే ప్రజల ఆశలు ఎన్నికల ఫలితాల అనంతరం గెలిచిన అభ్యర్థులు సంబరాల్లో మునిగిపోయారు. గెలుపోటములు సహజమని, అయితే ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధిపైనే దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు. త్వరలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం, కొత్త సర్పంచులు, వార్డు సభ్యులు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్.**



**భద్రాద్రి కొత్తగూడెం డిసెంబర్ 18 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్ట్ లలో డిసెంబర్ 21న (ఆదివారం) తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ ఫండ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.